పేపర్ లీకేజీలు.. లిక్కర్ ప్యాకేజీలు

ఇదే బీఆర్‌ఎస్ పాలన
- లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి
- బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీవర్ధన్‌రెడ్డి



షాద్‌నగర్: నిరసన దీక్షలో పాల్గన్న బీజేపీ నేతలు



చేవెళ్ల: మాట్లాడుతున్న మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

షాద్‌నగర్: రాష్ట్రంలో పేపర్ లీకేజీలు, లిక్కర్ ప్యాకేజీలతో ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీవర్ధన్‌రెడ్డి విమర్శించారు. సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలో పేపర్ లీకేజీ ఘటనపై నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రశ్నాపత్రం లీకేజీతో అర్హత సాధించిన విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీ, లిక్కర్ స్కాంపై సీఎం కేసీఆర్ ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో మంత్రి కేటీఆర్ ప్రమేయం ఉందని ఆరోపించారు. దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేస్తేనే నిజాలు బయటికి వస్తాయన్నారు. బీజేపీ నిరుద్యోగులకు అండగా నిలిచి పోరాడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, బాబయ్య, మిథున్‌రెడ్డి, అశోక్‌గౌడ్, వెంకటేష్‌గుప్తా, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, వంశీకృష్ణ, మురళి, అశోక్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

'టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను తొలగించాలి'

షాద్‌నగర్‌రూరల్: టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డిని వెంటనే విధులనుంచి తొలగించాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీకి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ గోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్ దీక్ష చేపట్టి న్యాయ పోరాటం చేస్తున్నారని చెప్పారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీఎస్పీ నాయకులు కుమార్, మల్లేశ్, నర్సింలు, నవీన్‌కుమార్, వెంకటేశ్, పరమేశ్, శివ, ఆంజనేయులు, యాదగిరి, జయప్రకాశ్, వెంకటేశ్, శివకుమార్, మహేశ్, రమేశ్, యాదయ్య, తులసీదాస్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ అసమర్థతతోనే పేపర్ లీకేజీ'

కొత్తూరు: టీఎస్‌పీఎస్సీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ ప్రభుత్వ అసమర్థతకు కారణమని బీఎస్పీ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రసేనా ఆధ్వర్యంలో పలువురు నాయకులు తహసీల్దార్ రాములుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. లీకు వ్యవహారంపై ప్రభుత్వం బాధ్యత వహించి ఇప్పటికే నిర్వహించిన పరీక్షలను రద్దు చేసి అన్నింటికీ కొత్తగా పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమనేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేశ్, సుదర్శన్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రాజీనామా చేయాలి: విశ్వేశ్వర్ రెడ్డి

చేవెళ్ల: నిరుద్యోగ విద్యార్థుల జీవితాల్లో చీకట్లు నింపిన టీఎస్‌పీఎస్సీ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ సీఎం కేసీఆర్ రాజీనామా చేయాలని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీకి నిరసనగా సోమవారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కొండా మాట్లాడుతూ.. పేపర్ తయారయ్యే ప్రదేశం ప్రింట్ అయ్యే ప్రదేశం వేర్వేరు చోట్లలో ఉండగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్‌లోకి ప్రశ్నపత్రం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. పలువురు బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధుల బంధువులు గ్రూప్–1 పరీక్షల్లో క్వాలిఫై అయ్యారని.. ఒకే మండలం నుంచి 50మందికి పైగా క్వాలిఫై అవ్వడం, ఓ కుగ్రామంలో ఆరుగురు క్వాలిఫై అవ్వడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ దీక్షలో బీజేపీ రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాశ్, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, తులసీరామ్ విజయ్‌కుమార్, అనంత్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, శర్వలింగం, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కారకులను కఠినంగా శిక్షించాలి

షాబాద్: పేపర్ లీక్ ఘటనకు కారణమైన వారందరిని కఠినంగా శిక్షించాలని బీఎస్పీ చేవెళ్ల అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కర్రె శ్రీశైలం డిమాండ్ చేశారు. సోమవారం టీఎస్‌పీఎస్సీ పేపర్లను రద్దు చేయాలని షాబాద్ తహసీల్దార్ సైదులుగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు సతీశ్, ఎల్లేశ్, స్వామి, నందీశ్వర్ తదితరులున్నారు.

టీఎస్‌పీఎస్‌సీని రద్దు చేయాలి

కొందుర్గు: టీఎస్‌పీఎస్‌సీని కమిటీని రద్దుచేసి నూతన కమిటీని ఏర్పాటుచేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీఎస్పీ నాయకులు జిల్లేడ్ చౌదరిగూడ తహసీల్దార్ విజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మల్లేశ్, బాలయ్య, రాధాకృష్ణ, యాదయ్య, నర్సింలు, యాదగిరి, ఆంజనేయులు, రాములు, రవి ఉన్నారు.

'అన్ని పరీక్షలు రద్దు చేయాలి'

షాద్‌నగర్‌టౌన్: టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో ఉన్న అందరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీఎస్పీ నేతలు తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ కోశాధికారి భీమయ్య మాట్లాడుతూ.. టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్ని రకాల పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కమిషన్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, కమిటీ సభ్యులను తొలగించాలని డిమాండ్‌చేశారు. సిట్ విచారణను కాకుండా సీబీఐతో విచారణ చేయించాలని డిమాండ్‌చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు హరికుమార్, చంద్రయ్య, మల్లేశ్, నరేశ్, బాలమణి, రియాజ్, హరీశ్, మురళి, సంజీవ్, ప్రవీణ్, జగదీశ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

షాద్‌నగర్ విద్యార్థులకు బంగారు పతకాలు

సత్తా చాటిన ప్రభుత్వ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ఏసీపీ కుషాల్కర్

షాద్‌నగర్: హైదరాబాద్‌లో నిర్వహించిన 2వ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో షాద్‌నగర్ విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు అండర్–14 విభాగం కథాస్‌లో వైష్ణవి, రాణి బంగారు పతకాలు సాధించారు. అండర్–8 బాలుర కథాస్ విభాగంలో పట్టణానికి చెందిన పార్థు బంగారు పతకాన్ని సాధించినట్లు కరాటే మాస్టర్ ఎత్తిన చెన్నయ్య తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను షాద్‌నగర్ ఏసీపీ కుషాల్కర్, పాఠశాల హెచ్‌ఎం శివకుమారి, ఉపాధ్యాయుడు అర్జునయ్య అభినందించారు.

తీన్మార్ మల్లన్నపై 'జాగృతి' ఫిర్యాదు



ఎస్‌ఐ విజయ్‌కు ఫిర్యాదు చేస్తున్న భారత్ జాగృతి నాయకులు

షాద్‌నగర్‌రూరల్: భారత్ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కవితపై అసభ్యకరంగా మాట్లాడిన తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని భారత్ జాగృతి నియోజకవర్గ కన్వీనర్ ముస్తఫా డిమాండ్ చేశారు. ఈ మేరకు భారత్ జాగృతి నాయకులు సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ విజయ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముస్తఫా మాట్లాడుతూ.. స్త్రీలను గౌరవించాల్సిన దేశంలో మహిళలపట్ల అసభ్యంగా మాట్లాడటం తగదన్నారు. ఎమ్మెల్సీ కవితపట్ల అవమానకరంగా మాట్లాడుతూ మహిళల హక్కులను కాలరాస్తున్న తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో భారత్ జాగృతి విద్యార్థి విభాగం కన్వీనర్ బాలాజీఉదయ్, నాయకులు మల్లేశ్, విఘ్నేశ్వర్‌రెడ్డి, సంతోశ్, శ్రీకాంత్, విజయ్ తదితరులున్నారు.

28 నుంచి కొమరబండలో కల్యాణోత్సవాలు

దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఈఓ శ్రీనివాస్



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఈఓ శ్రీనివాస్, సర్పంచ్ చంద్రశేఖర్

షాబాద్: కొమరబండ బుగ్గరామేశ్వర స్వామి ఆలయ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని దేవాదాయ–ధర్మాదాయ శాఖ ఈఓ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొమరబండ బుగ్గరామేశ్వస్వామి ఆలయంలో ఈ నెల 28న పార్వతీ పరమేశ్వరుల కల్యాణం నిర్వహించేందుకు నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శ్రీనివాస్ సోమవారం సర్పంచ్ ఏశాల చంద్రశేఖర్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జాతర ఏర్పాట్లను గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాని సూచించారు.

ఘనంగా నాగవెల్లి బోనాలు



ఒగ్గు కథ చెపుతున్న కళాకారులు

శంకర్‌పల్లి: మండల పరిధిలోని శేరిగూడ గ్రామంలో సోమవారం నాగవెల్లి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఇంటి నుంచి బోనాలు తీసుకుని వెళ్లి అమ్మవారికి సమర్పించారు. గ్రామంలోని పుర వీధుల మీదుగా ఊరేగించి నిర్వహించారు. నాగవెల్లి కార్యక్రమంలో భాగంగా శివసత్తుల ఆటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ ఇంద్రసేనా రెడ్డి, కురుమ సంఘం గ్రామ అధ్యక్షుడు నర్సింహులు, ఉపాధ్యక్షుడు చీర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

23న తైబజార్ వేలం

షాబాద్: ఈ నెల 23న మండల పరిధిలోని సర్దార్‌నగర్ తైబజార్ వేలం నిర్వహించనున్నట్లు సర్పంచ్ మునగపాటి స్వరూప సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు సర్దార్‌నగర్ పంచాయతీ కార్యాలయంలో వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వేలంలో పాల్గొనే వారు 21న సాయంత్రం 5గంటల వరకు పంచాయతీ పేరుపై రూ.50వేలు డీడీ తీసి పంచాయతీ కార్యాలయంలో అందజేయాలన్నారు.

వర్షపు నీటిని వృథా చేయొద్దు

ఎంపీడీఓ మహేశ్‌బాబు

కొందుర్గు: వర్షపునీటిని వృథా చేయకూడదని ఎంపీడీఓ మహేశ్‌బాబు సూచించారు. నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో మండలంలోని చౌదరిగూడ, ఇంద్రానగర్, పెద్దఎల్కిచర్ల, ఎదిర ఉన్నత పాఠశాలలతోపాటు లాల్‌పహాడ్ కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. వర్షపునీటిని నిల్వ చేసి క్లోరినేషన్ చేయాలని సూచించారు. నీటిని వృథాచేయకుండా భూమిలోకి ఇంకేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ప్రవళిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీడీఓ

సెర్ప్ ఉద్యోగులకు త్వరలో వేతనాల పెంపు

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే, డీఆర్‌డీఏ, సెర్ప్ ఉద్యోగులు

మొయినాబాద్ రూరల్: చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి సెర్ప్ ఉద్యోగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ ప్రకటించనున్నట్లు బడ్జెట్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సెర్ప్, డీఆర్‌డీఏ ఉద్యోగుల 21 ఏళ్ల ఎదురు చూపులు ఫలించడంతో ఏపీఎం జిల్లా అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో కృతజ్ఞతా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మాట ఇస్తే తప్పరని మరో మారు నిరూపించారన్నారు. జీఓ నెంబర్ 11ను విడుదల చేయడం అభినందనీయమన్నారు. ఈ జీఓతో రాష్ట్రంలో 3,950 మందికి లబ్ధి చేకూరనుండగా నియోజకవర్గ పరిధిలో 46మంది ఉద్యోగులున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నక్షత్రంజీవంతు, షాబాద్ ఏపీఎం నర్సింహులు, నవాబ్‌పేట్ ఏపీఎం మంజులావాణి, సీసీలు జంగయ్య, పి.జంగయ్య, కె.నిర్మల, రమేశఖ, మల్లేశ్, మంజుల, సాగర్, షబ్బీర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



నారాయణదాస్ అందజేసిన పరీక్ష ప్యాడ్‌లతో విద్యార్థులు

అంబేడ్కర్ జాతీయ అవార్డు గ్రహీత నారాయణదాస్

చేవెళ్ల: పదో తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అంబేడ్కర్ జాతీయ అవార్డు గ్రహీత కడమంచి నారాయణదాస్ అన్నారు. మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి, ఊరేళ్ల తంగడపల్లి, కౌకుంట్ల, అంతారం, ఆలూరు, ఖానాపూర్, చేవెళ్ల, గుండాల, మల్కాపూర్ గ్రామాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సోమవారం నారాయణదాస్ పరీక్షప్యాడ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ప్రోత్సహించేందుకు తనవంతు సాయంగా పరీక్షప్యాడ్‌లు పంపిణీ చేస్తున్నా అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

టాపర్‌లకు ల్యాప్‌టాప్‌లు బహుమతి: ఉప సర్పంచ్ కావ్య

కందవాడ పాఠశాలలో 10వ తరగతిలో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు బహుమతిగా అందజేస్తామని కందవాడ ఉప సర్పంచ్ కావ్యకృష్ణాగౌడ్ ప్రకటించారు. మండల పరిధిలోని కందవాడ జెడ్పీహెచ్‌ఎస్‌లో సోమవారం గ్రామానికి చెందిన బీజేపీ యువ నాయకుడు కేశపల్లి మహేందర్ రెడ్డి 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, స్టేషనరీ అందించాడు. దాత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు తనవంతు సహాయంగా వీటిని అందించినట్లు తచెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు. అనంతయ్య, రవీందర్, నరేశ్, సతీశ్, శశివర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎగ్జామ్ కిట్ పంపిణీ

మొయినాబాద్‌రూరల్: విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని హార్ట్ టూ హెల్ప్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మూడే రవినాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అమ్డాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆయన 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుంచి ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో విద్యార్థుల అభివృద్ధి కోసం పదో తరగతి పరీక్ష ఫీజులు, ఎగ్జామ్ కిట్స్ అందజేస్తున్నామన్నారు. విద్యుత్ శాఖలో పని చేస్తున్న దాత దాత మంజువాణి సహకారంతో వీటిని పంపిణీ చేస్తున్నామన్నారు.

పీఆర్‌ఓ పాషాకు మెల్విన్‌జోన్ అవార్డు



అవార్డు అందుకుంటున్న పాషా

ఆమనగల్లు: ఆమనగల్లు లయన్స్‌క్లబ్ పీఆర్‌ఓ పాషాకు ఇంటర్నేషనల్ లయన్స్‌క్లబ్ నుంచి మెల్విన్ జోన్ అవార్డు లభించింది. ఆమనగల్లు లయన్స్‌క్లబ్ గత కొన్నేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. క్లబ్ చేపడుతున్న సేవలను విస్తృతంగా ప్రచారం చేయడంలో గత 15 ఏళ్లుగా క్లబ్ పీఆర్‌ఓగా పనిచేస్తున్న పాషా విశేషంగా కృషి చేస్తున్నారు.హైదరాబాద్‌లోని లక్డీకాపూల్‌లో అబోడ్ హోటల్ ఆడిటోరియంలో సోమవారం లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ 320ఎ ఎంజేఎఫ్, పీఎంజేఎఫ్‌ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పీఆర్‌ఓ పాషాకు మెల్విన్‌జోన్ ఫెలో అవార్డును లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ డైరెక్టర్ జీఎస్ హోరా అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్‌లు చెన్నకిషన్‌రెడ్డి, జూలురి రఘు, జూలురి రమేశ్‌బాబు, నరేందర్‌రెడ్డి, రాంరెడ్డి లయన్స్ కంటి ఆస్పత్రి చైర్మన్ డా.దామోదర్‌రెడ్డి, ఇంటర్నేషనల్ డైరెక్టర్ సునీల్‌కుమార్, విద్యాసాగర్‌రెడ్డి, రాధాకృష్ణ, జాన్సన్, జయదేవ్, శ్రీనివాస్‌రావ్, లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ బావండ్ల వెంకటేశ్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్‌ఎస్‌లో చేరికలు

షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

షాద్‌నగర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్శితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గులాబీ గూటికి చేరుతున్నారని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం కేశంపేట మండల పరిధిలోని వేముల నర్వ గ్రామానికి చెందిన వంద మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక పథకాలను రూపొందించి విజయవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా పల్లెలు, పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగానిధులు మంజూరు చేస్తోందన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో పల్లెమోని నర్సింహ, నర్సింలు, గాండ్ల అశోక్, రఘునందన్‌రెడ్డి, పరిగి యాదయ్య, మనోహర్, శ్రీనివాస్, భిక్షపతి, కృష్ణయ్య, శేఖర్, శివ, రాంచంద్రయ్య, రాములు, శ్రీనివాసులు, చిట్టిబాబు, బాలయ్య, చెన్నయ్య, గణేశ్, తదితరులున్నారు.

ఇంటర్ పరీక్షలకు 181మంది గైర్హాజరు

షాద్‌నగర్‌టౌన్: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు సోమవారం గణితం, బోటని, పొలిటికల్ సైన్స్ పరీక్షలు నిర్వహించారు. షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఏడు పరీక్షా కేంద్రాల్లో 2,780 మంది విద్యార్థులకు గాను 2,599 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 181 మంది గైర్హాజరయ్యారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 509మంది విద్యార్థులకు గాను 479మంది, మొగిలిగిద్ద ప్రభుత్వ కళాశాలలో 222మంది విద్యార్థులకు గాను 215మంది, ప్రతిభ కళాశాలలో 361 మందికి గాను 336మంది, విశ్వభారతి కళాశాలలో 506మందికి గాను 482 మంది, విజ్ఞాన్ కళాశాలలో 590మందికి గాను 544మంది, విజేత జూనియర్ కళాశాలలో 364 మందికి గాను 333మంది, శ్రీ సాయి ఒకేషనల్ కళాశాలలో 223మందికి గాను 210 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ఇంటర్ పరీక్షల కస్టోడియన్ అధికారులు శ్రీకాంత్, కిష్టప్ప తెలిపారు.

విద్యార్థులకు దాతల సహకారం అవసరం

షాబాద్: పేద విద్యార్థులకు దాతల సహకారం అవసరమని సర్దార్‌నగర్ జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం జంగయ్య అన్నారు. సోమవారం సర్దార్‌నగర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పరికరాల కోసం సర్పంచ్ సర్పంచ్ మునగపాటి స్వరూప నర్సింహులు.రూ.5వేలు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు దాతలు సహకరిస్తే వారు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని చెప్పారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. తాము సంపాదించిన దాంట్లో కొంత డబ్బు పేద విద్యార్థులకు ఖర్చు చేస్తామన్నారు. అదేవిధంగా ప్రభుత్వం పంపిణీ చేసిన రాగి జావ రుచి చూపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులున్నారు.

చెరువు కట్టకు మరమ్మతులు చేపట్టండి

కొత్తూరు: పట్టణ సమీపంలో ఉన్న కాశన్నకుంట చెరువు కట్టకు మరమ్మతులు చేపట్టాలని మత్స్యకార సంఘం సభ్యుడు అంజయ్య సోమవారం ఒక ప్రకటనలో ఇరిగేషన్ అధికారులను కోరారు. ఏళ్ల నుంచి చెరువు మరమ్మతులు చేయని కారణంగా పూడిక, కంపచెట్లు పెరిగి నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయిందన్నారు. దీనికి తోడు చెరువు కట్టకు పలుచోట్ల లీకేజీలు ఉన్నట్లు తెలిపారు. భారీ వర్షాలు కురిస్తే చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు స్పందించి కట్టకు మరమ్మతులు చేపట్టాలని ఆయన కోరారు.

అంధత్వ రహిత సమాజానికే 'కంటి వెలుగు'

మున్సిపల్ చైర్మన్ నరేందర్



కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ నరేందర్ తదితరులు

షాద్‌నగర్‌రూరల్: అంధత్వ రహిత సమాజం నిర్మించేందుకు ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు(ప్రభుత్వ డిగ్రీ కళాశాల)లో కొనసాగుతున్న కంటివెలుగు కార్యక్రమాన్ని చైర్మన్ నరేందర్, కౌన్సిలర్ చెట్ల పావనినర్సింలుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కంటి చూపును కోల్పోతే జీవితం అంధకారంగా మారుతుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలను చేయించుకోవాలని అన్నారు. ఆరోగ్య తెలంగాణ నిర్మాణం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో చెట్ల నర్సింలు, భూపాల్‌రెడ్డి, గుద్దు యాదవ్, నందిగామ శ్రీనివాస్, జంగయ్య, కాశన్న, పాండు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న నిర్వాహకులు

బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు

మొయినాబాద్‌రూరల్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. మండల పరిధిలోని చిన్న మంగళారంలో మూడు రోజులుగా కొనసాగుతున్న జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు సోమవారంతో ముగిశాయి. చిన్న మంగళారం గ్రామానికి చెందిన అంజన్న యువసేనకు మొదటి బహుమతిగా రూ.50వేలు, కాశింబౌలి జట్టుకు ద్వితీయ బహుమతిగా రూ.25వేలు, రత్నం అన్న యువసేనకు మూడో బహుమతిగా రూ.10వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బాలమణి, స్వరూప, వాసుదేవ్, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు విజయ, మాజీ ఉపసర్పంచ్ రాములు, ఉపసర్పంచ్ గోపాల్, వార్డు సభ్యులు గొట్టయ్య, రాములు, నవీన్‌రెడ్డి, పలువురు నాయకులు, వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

పనికి తగిన వేతనం కల్పించండి

కడ్తాల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను, రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్. రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. జీపు జాత ప్రచారంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో వారు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్మికులక పనికి తగిన వేతనం, ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.